క్లుప్తంగా

పర్యావరణాన్ని కాపాడాలి



రాజాపూర్(బాలానగర్): ప్రతి ఒక్కరు పది మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్ తెలిపారు. బుధవారం బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరస రాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనాలు అంతరించడం తో వాతావరణంలో మార్పులు ఏర్పడి సకా లంలో వర్షాలు కురవడం లేదన్నారు. రైతులు కూడా తమ పొలంగట్లపై ఖాళీ స్థలాల్లో మొ క్కలు పెంచుకోవాలని, గ్రామాల్లో యువకులు అవగాహన కల్పించాలన్నారు. ఎస్ఐ లెని న్‌గౌడ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చదువుపై శ్రద్ధ పెట్టాలి



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: విద్యార్థులు క్రమ శిక్షణ, అంకితభావం కలిగి మంచిగా చదువుకొ ని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ప్ర ముఖ మిమిక్రీ ఆర్టిస్ట్, నటుడు కమెడియన్ శివారెడ్డి అన్నారు. మండలంలోని ధర్మాపూర్ శివారులో జయప్రకాష్ నారాయణ్ ఇంజినీరిం గ్ కళాశాలలో పాలిటెక్నిక్ విద్యార్థులకు ఫ్యూ షన్ ఫెయిస్టు పేరుతో ఫ్రెషర్స్ డే నిర్వహిం చారు. ఈ వయస్సులో ఆటలు, పాటలతో పా టు చదువు పట్ల శ్రద్ధ కలిగి ఉండాలని చెప్పా రు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి వి.వెం కటరామారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కృష్ణమూ ర్తి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీఈ చంద్రశేఖర్‌తో పాటు వివిధ విభాగాల అధిప తులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీ



మిడ్జిల్: మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకా ణాలను బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ దుకాణం లో నిల్వ, పంపిణీ వివరాలను పరిశీలించారు. రైతులు ఇబ్బంది పడొద్దని, సరిపోయినంత యూరియా ఉందని, మండలంలో బుధవారం 90.45 టన్నుల యూరియా వచ్చిందన్నారు. రైతులు అధిక మొత్తంలో యూరియా వాడొద్ద ని సూచించారు. ఆయన వెంట ఏఓ సిద్ధార్థ, ఏఈఓలు భరత్, సాయికృష్ణ పాల్గొన్నారు.

బీపీ మండల్ విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి

భూత్పూర్: జిల్లా కేంద్రంలోని పద్మావతి కాల నీలో గ్రీన్‌బెల్ట్ ఆవరణలో 28న బీపీ మండల్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ సభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్‌నర్సయ్య, కార్యదర్శి రవికుమార్ యా దవ్ అన్నారు. బుధవారం భూత్పూర్‌లో విలే కర్ల సమావేశంలో తెలిపారు. స్వాతంత్ర్యం అ నంతరం 45 ఏళ్ల తర్వాత బీపీ మండల్ గారి సిఫారుసుల మేరకు సమస్త బీసీ కులాలకు కేం ద్ర ప్రభుత్వాల్లో రిజర్వేషన్లు రావడం జరిగిం ది. రెండో అంబేడ్కర్ అయిన బీపీ మండల్ సేవలను స్మరిస్తూ మహబూబ్‌నగర్ పట్టణం లో విగ్రహావిష్కరణకు జిల్లా, మండలాలకు చెందిన అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు. కార్యక్రమం లో సీనియర్ నాయకులు మహబూబ్‌నగర్ ని యోజకవర్గ అధ్యక్షుడు రమేష్ యాదవ్, జుర్రు నారాయణ, వెంకటనారాయణ, కోట్ల రాము లు, వెంకటేష్, బాలస్వామి, ప్రణయ్ కుమార్, లక్ష్మీనారాయణ ఉన్నారు.

రేపు సామాజిక తనిఖీ ప్రజావేదిక

గండీడ్: సామాజిక తనిఖీ ప్రజావేదిక శుక్ర వారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ హరిశ్చం ద్రారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. 1 ఏప్రిల్ 2024 నుంచి 31 మార్చి 2025 వరకు మండలంలోని 27 గ్రామ పంచా యతీల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉపా. ధిహామీ పథకం కింద పలు రకాల పనులు చేపట్టినట్లు తెలిపారు. వాటికి సంబంధించిన సామాజిక తనిఖీ ప్రజావేదికను గండీడ్ మం డల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహిం చనున్నట్లు ఆయన తెలిపారు. ఇది వరకు గ్రామాల్లో ఎస్ఆర్‌పీలు, డీఆర్‌పీలు గ్రామ సభలు నిర్వహించారని తెలిపారు. వాటి ఆధారంగా ప్రజావేదిక ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నా రు. ప్రజావేదికకు జిల్లా అధికారులతో పాటు టీఏలు, ఎఫ్ఏలు, పంచాయతీ కార్యదర్శు లు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.



మహబూబ్‌నగర్‌లో గాయత్రీదేవి రూపంలో..



అమిస్తాపూర్‌లో సంతానలక్ష్మీదేవిగా..



దేవరకద్ర వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయం లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



కురుమూర్తిలో అన్నపూర్ణాదేవికి పూజలు చేస్తున్న భక్తులు

అన్నపూర్ణాదేవిగా అమ్మవారు

- మహబూబ్‌నగర్‌లో గాయత్రీదేవి రూపంలో దర్శనం
- భూత్పూర్‌లో సంతానలక్ష్మి అవతారం
- భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు



మహబూబ్‌నగర్‌లో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లాలో దుర్గామాత బుధవారం దేవరకద్ర, లక్ష్మీపల్లి, నవాబ్‌పేట, చిన్నచింతకుంట మండల కేంద్రాల్లో అన్నపూర్ణాదేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. మహబూబ్ నగర్‌లో గాయత్రిదేవి రూపంలో భక్తులకు దర్శన మిచ్చారు. భూత్పూర్‌లో సంతానలక్ష్మి అవతారం లో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. పలు చోట్ల మహిళా భక్తులు సామూహిక కుంకుమార్చన చేశారు.

- మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం బ్రాహ్మణవా డిలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారిని గాయత్రీదేవి రూపంలో అలంకరిం చారు. అనంతరం మహిళా భక్తులు కుంకుమార్చన నిర్వహించారు. సింహగిరిలో లక్ష్మీనరసింహ ఆల య ప్రాంగణంలో శ్రీ కామేశ్వరి సమేత ఐశ్వరేశ్వర స్వామి దేవస్థానం, రవీంద్రనగర్‌లోని పోచమ్మ దే వాలయం, జెడ్పీ కార్యాలయం సమీపంలోని ద్వార కామయి బాబా, పంచముఖి ఆలయంతో పాటు ఇతర ఆలయాల్లో అమ్మవారికి పూజలు చేశారు.
- దేవరకద్రలో మూడో రోజు దుర్గామాతను అన్న పూర్ణేశ్వరిదేవిగా అలంకరించి పూజలు చేశారు. ఈ శ్వర వీరప్పయ్యస్వామి దేవాలయం, వాసవీ కన్య కాపరమేశ్వరి దేవాలయంలోని అమ్మవారిని అన్న పూర్ణదేవిగా అలంకరించారు. అనంతరం మహి ళలు సామూహిక కుంకుమార్చన ఘనంగా నిర్వ హించారు. ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం లో వాసవీమాతను గాయత్రీదేవిగా అలంకారం చేసి పూజలు నిర్వహించారు.
- లక్ష్మీపల్లి గ్రామంలో కనకదుర్గా దేవాలయంలో అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు.
- చిన్నచింతకుంట మండలం కురుమూర్తిలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.
- భూత్పూర్, అమిస్తాపూర్, పోతులమడుగు, అన్నాసాగర్, రావులపల్లి, అమిస్తాపూర్ సమీపం లోని షిర్డిసాయి మందిరంలో అమ్మవారు శ్రీ సంతా నలక్ష్మీదేవి అలంకరణతో భక్తులకు దర్శనమి చ్చారు. అమ్మవారికి అభిషేకంతో పాటు హోమం, కుంకుమార్చన, అన్నప్రసాదం చేపట్టారు.

దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి: మాజీ మంత్రి



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. నవరాత్రి ఉ త్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ వీరాంజనే య స్వామిదేవాలయంలో ఏర్పాటు చేసిన దు ర్గామాత అమ్మవారికి, అనంతరం చిన్నదార్ప ల్లి గ్రామంలో అమ్మవారికి ఆయన ప్రత్యేక పూ జలు చేశారు. అమ్మవారి ఆశీర్వాదం ప్రతి ఒక్క రిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అ న్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కా ర్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెం కన్న, శివరాజు ఉన్నారు.

ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు



ఆదర్శ కళాశాలలో బతుకమ్మలతో విద్యార్థులు



నవాబుపేటలో బతుకమ్మ ఆడుతున్న ఐసీడీఎస్ సిబ్బంది



కొమిరెడ్డిపల్లిలో బతుకమ్మలతో ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి కవిత, మహిళలు

మహబూబ్‌నగర్ రూరల్: మండలంలోని ధర్మాపూ ర్ గ్రామ శివారులో జయప్రకాష్ నారాయణ్ ఇంజి నీరింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను సమీప చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మి మిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి, కళాశాల చైర్మన్ కేఎస్ రవికు మార్, కళాశాల కార్యదర్శి వి.వెంకటరామారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కృష్ణమూర్తి, పాలిటెక్నిక్ ప్రిన్సి పాల్ వీఈ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆదర్శ కళాశాలలో..

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఆదర్శ డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. కళాశాల ఆవరణలో బ తుకమ్మలను పేర్చి విద్యార్థులు ఘనంగా బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు గజల య్య, కార్యదర్శి రాములు, కోశాధికారి అరుణ్‌కు మార్‌రెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: బతుకమ్మ సంబరాల్లో భాగంగా మం డల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యా లయం ఎదుట సిబ్బంది బతుకమ్మలతో ఆడిపాడి అలరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బం ది, ఐసీడీఎస్ సిబ్బంది బతుకమ్మలతో అలరించా రు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాజ రాజేశ్వరి, ఎంపీడీఓ జయరాంనాయక్ జయమ్మ, సరస్వతి, ప్రమీళ, అనుసూయ ఉన్నారు.

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని ప్రాథ మిక పాఠశాల ఆవరణలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్ మండలాలకు చెందిన అంగన్‌వాడీ సిబ్బంది బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్లు సుశీల, జ్యోతి, మహేశ్వరి ఉన్నారు.

బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే సతీమణి కవిత

అడ్డాకుల: మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లిలో బుధవారం రాత్రి బతుకమ్మ సంబరాలకు దేవ రకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సతీమణి కవిత హాజరై దుర్గామాతకు పూజలు చేశారు. తర్వాత పూలతో అలంకరించిన బతుకమ్మ ఎత్తుకున్నారు. బతుకమ్మలకు పూజ చేసి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు, నాయకులు తది తరులు ఉన్నారు.

విద్యార్థులకు తైక్వాండో బెల్టు గ్రేడింగ్ పరీక్షలు



మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలోని రవీం ద్రభారతి హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు తైక్వాండో బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్య దర్శి సురేందర్‌బాబు మాట్లాడుతూ బెల్టు గ్రేడింగ్ పరీక్షలో విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు తెలి పారు. శ్రీనిత్య శ్రీవర్ష ఎల్లో బెల్టు, ఎం.వర్షిత్ బ్లూ బెల్టు, జయచంద్రిక డబుల్ బ్లూ వన్, సాత్విక్ బ్లూ వన్, ఆదిత్యరెడ్డి డబుల్ ప్రమోట్ బ్లూ వన్, చరణ్ తేజ్, నవదీప్‌రెడ్డి, శ్రీరామ్ ఎల్లో వన్ బెల్టులు, కె.దీ క్షిత, బి.సాత్విక, ఎస్.శ్రీజిత్, ఆకాశరెడ్డి, వై.మాధ వదీప్‌లు రెడ్ వన్ బెల్టులు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు తైక్వాండో క్రీడలో రాష్ట్ర, జాతీయ స్థా యికి ఎదగాలని కోరారు. బెల్టులు పొందిన విద్యా ర్థులను పాఠశాల కరస్పాండెంట్ నందీశ్వర్ అభినం దించారు. జిల్లా అధ్యక్షుడు జి.సాయిలు, కోశాధికా రి శంకర్, కోచ్ రాజేష్ పాల్గొన్నారు.

'మాజీ కౌన్సిలర్‌పై చర్య తీసుకోవాలి'



అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని అ సభ్య పదజాలంతో దూషించిన మాజీ కౌన్సిలర్ క ట్టా రవికిషన్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు డిమాండ్ చేశా రు. ఈ మేరకు బుధవారం ఉదయం కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి కొద్దిసేపు నిరసన తెలి పారు. అనంతరం క్లాక్‌టవర్ నుంచి ర్యాలీ చేసి కలె క్టరేట్‌కు చేరుకున్నారు. కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్‌కు వినతిపత్రాలు సమర్పించారు. వారికి సీఐటీయూ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సంద ర్భంగా సంఘం నాయకులు కిల్లె గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను ఫోన్‌లో దూషించడం తగదన్నారు. కార్యక్రమాల్లో బాధిత మున్సిపల్ కార్పొరేషన్ కమి షనర్ టి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డితో పాటు ఏసీపీలు కరు ణాకర్‌గౌడ్, జ్యోత్స్నదేవి, ఆర్ఓలు మహమ్మద్ ఖా జా, యాదయ్య, ఆయా విభాగాల అధికారులు, సి బ్బంది, ఆయా సంఘాల నాయకులు ఉన్నారు.

పాలమూరు: మున్సిపల్ కమిషనర్‌పై దుర్భాషలా డిన మాజీ కౌన్సిలర్‌పై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఒకప్రకటనలో డిమాండ్ చేశారు.

మహబూబ్‌నగర్ రూరల్: మహబూబ్‌నగర్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ కౌన్సిలర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీ ఎస్ జి ల్లా అధ్యక్షుడు కంతి ఖాదరయ్య డి మాండ్ చేశారు. మాజీ కౌన్సిలర్‌పై చట్టప్ర కారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ నాయకుల తీరు సరికాదు

స్టేషన్ మహబూబ్‌నగర్: బీఆర్ఎస్ నాయకులు మతిస్థిమితం కోల్పోయి ఇష్టానుసారంగా మాట్లా డుతున్నారని, ఇది సరికాదని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములుయాదవ్, మాజీ కౌన్సిలర్ ఖా జాపాషా అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం వారు విలేకర్ల సమావే శంలో మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ పట్ల మాజీ కౌన్సిలర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రం గా ఖండిస్తున్నట్లు తెలిపారు.

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): మున్సిపల్ కమిష నర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డిపై మాజీ కౌన్సిలర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికావని టీజీఓ జిల్లా అధ్య క్షుడు విజయ్‌కుమార్ అన్నారు. టీజీఓ సంఘం నా యకులు కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి మద్ద తుగా నిలిచారు. కార్యక్రమంలో టీజీఓ జిల్లా కార్య దర్శి వరప్రసాద్, కోశాధికారి టైటస్ పాల్, అసోసి యేట్ అధ్యక్షుడు యాదగిరి, తానాజీ, జాయింట్ సెక్రటరీ నరేష్‌కుమార్, డీటీ దేవేందర్, రవి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



రాజాపూర్: కాంగ్రెస్ పాలనలో ఎన్నడూ లేనంత అభివృద్ధి జరుగుతోందని బాలానగర్, రాజాపూర్ ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మల్లేపల్లి గ్రామంలో ముడా నిధులు రూ.22లక్షల తో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అనునిత్యం తపిస్తూ ప్రభు త్వం నుంచి నిధులు తీసుకొచ్చి అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో రూ.30 కోట్ల ముడా నిధులతో గ్రామాల్లో సీసీరోడ్లు వేస్తున్నా మన్నారు. బాలానగర్ నుంచి పెద్దరేవల్లి, గంగా పూర్ వరకు డబుల్‌రోడ్డు పనులు జరుగుతున్నాయ న్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సునితాశ్రీ నివాస్, నాయకులు శ్రీనివాస్‌నాయక్, అశోక్‌కు మార్, శివకుమార్, వెంకట్, గణేష్ పాల్గొన్నారు.

రూ.15 కోట్లు మంజూరు

కొత్తకోట: పట్టణాభివృద్ధికి రూ.15కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు మున్సిపల్ కమిష నర్ బుధవారం తెలిపారు. ఈ మేరకు జారీచేసిన జీవో ప్రకారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు కోసం రూ.6కోట్లు, శనగ చెరువు బం డ్ అభివృద్ధికి రూ.5కోట్లు, పట్టణంలోని పలు ప్రాం తాల్లోని ప్రభుత్వ భూముల్లో పార్కుల అభివృద్ధికి రూ.2కోట్లు, మీడియన్ ప్లాంటేషన్‌కు, రూ. 50 లక్షలు, స్టార్మ్ వాటర్ డ్రైన్లకు రూ.1.50కోట్లను మం జూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల తరపున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.



హన్వాడ ఎఫ్‌పీసీఎస్ ఎదుట తెల్లవారుజామున యూరియా కోసం రైతుల క్యూ లైన్

ఊరించారు.. ఉసూరుమనిపించారు

- యూరియా అందక వెనుదిరిగిన అన్నదాతలు
- పలు చోట్ల రైతుల క్యూ లైన్లు



జానంపేటలో ట్రాక్టర్‌పై కూర్చొని టోకెన్లు రాస్తున్న సీఈఓ భాస్కర్‌గౌడ్



నవాబుపేటలో మార్కెట్ యార్డులో రైతుల క్యూ



రాజాపూర్‌లో క్యూలో నిల్చున్న రైతులు

హన్వాడ: వారం రోజులుగా యూరియా కోసం ఎదురు చూసిన అన్నదాతలకు నిరాశే ఎదురైంది. బుధవారం తెల్లవారుజాము నుంచి బారులు తీరిన రైతులకు సరిపడా యూరియా దొరక్క నిరాశతో వెనుదిరిగారు. టోకన్లు పొందిన చాలా మంది రైతు లకు యూరియా పంపిణీ చేయడంలో అధికారులు విఫలమయ్యారు. వారం రోజుల క్రితం టోకన్లు పొందిన రైతులు ఎఫ్‌పీసీఎస్‌కు బుధవారం తెల్లవా రుజామునే వచ్చి క్యూలైన్‌లు కట్టారు. మరికొంద రు ఏకంగా ఒక రోజు ముందే వచ్చి ఎఫ్‌పీసీఎస్ ప్రాంగణంలో నిద్రలు చేసి క్యూలైన్‌లో నిల్చున్నా రు. బుధవారం 200 మందికి మాత్రమే యూరియా పంపిణీ చేయడంతో మిగతా రైతులు వెనుదిరిగాల్సి వచ్చింది.

- **రాజాపూర్:** మండల కేంద్రంలో రైతులు యూ రియా వస్తోందన్న సమాచారంతో పడిగాపులు కాశారు. ఫర్టిలైజర్ దుకాణానికి ఒకలోడ్ యూరి యా అలాట్ కావడంతో అప్పటికే అక్కడికి చేరు కున్న రైతులు క్యూలో నిల్చోగా పోలీసుల మధ్య వారికి వ్యవసాయశాఖ అధికారి, ఏఈఓ శ్రీనివాస్ లు టోకెన్లు ఇచ్చారు. చివరికి కొందరు రైతులకు టోకెన్లు దొరక్క నిరాశతో వెనుదిరిగారు.
- **నవాబుపేట:** యూరియా కోసం అన్నదాతలు క్యూకట్టి టోకెన్లు పొందారు. కొరత మూలంగా అన్నదాతలకు ఒక్కరికి ఒకే బస్తా ఇవ్వటంతో రైతు లకు యూరియా కొరత తీరటం లేదు.
- **దేవరకద్ర:** నియోజకవర్గ కేంద్రంలోని మన గ్రోమోర్ కేంద్రం వద్ద యూరియా పంపిణీ చేశారు. గతంలో టోకెన్లు తీసుకున్న రైతులకు యూరియా పంపిణీ చేయడంతో టోకెన్లు ఉన్న రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. పోలీసులు జోక్యం చేసుకు ని రైతులకు యూరియా పంపిణీ చేశారు.
- **మిడ్జిల్:** మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయం, మనగ్రోమోర్, హాకాసెంటర్, కిసాన్ ట్రేడర్స్, మల్లాపూర్ సుధాకర్‌రెడ్డి, ఐదు షాప్‌లకు కలిసి 1700 బస్తాల యూరియా రాగా, రైతులు గం టల తరబడి షాప్‌ల దగ్గర క్యూ కట్టారు. ఉదయం 6గంటల నుంచి రైతులు క్యూ లైన్‌లో నిలబడి ఉన్నారు. వ్యవసాయ అధికారులు, పోలీసుల సమ క్షంలో యూరియా పంపిణీ చేశారు. చివరికి కొంత మంది రైతులకు యూరియా దొరకకపోవడంతో నిరాశతో తిరిదిరిగారు.
- **అడ్డాకుల:** మూసాపేట, అడ్డాకుల మండలాల్లో యూరియా కోసం రైతులు బారులు తీరారు. మం డల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ వచ్చిన త ర్వాత టోకెన్ల కోసం రైతులు ఎగబడ్డారు. జానం పేటలో సింగిల్‌విండో గోదాం వద్ద రైతులు పెద్ద సంఖ్యలో గుమికూడారు. తోపులాడుకునే పరిస్థితి నెలకొనడంతో పోలీసులు రైతులను సముదాయిం చారు. తర్వాత సీఈఓ భాస్కర్‌గౌడ్ కార్యాలయం ఎదుట ట్రాక్టర్‌పై కూర్చొని టోకెన్లు రాశాడు. తర్వాత టోకెన్లు పొందిన రైతులు వరుస క్రమంలో యూరియాను తీసుకెళ్లారు. మూసాపేటకు మూడు లారీలు, జానంపేటకు వచ్చిన ఒక లారీ యూరి యాను రైతులకు పంపిణీ చేసినట్లు ఏఓ అనిల్‌కు మార్ తెలిపారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



కొల్లూర్‌లో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

నవాబుపేట: మండలంలోని కొల్లూర్ గ్రామంలో బోనాల ఉత్సవాలు బుధవారం ప్రారంభించారు. ప్రతి ఏడాది దసరాకు గ్రామ దేవతలకు మూడు రోజుల పాటు బోనాలు సమర్పిస్తారు. బుధవారం మొదటి రోజు పోచమ్మతల్లికి బోనాలు సమర్పిం చారు. రోజుకు ఒక దేవత చొప్పున మూడు రోజు లు ముగ్గురు గ్రామ దేవతలకు మొక్కులు చెల్లిం చుకోవటం ఇక్కడి భక్తుల ప్రత్యేకత. ఈ సందర్భం గా కొల్లూర్ గ్రామంతో పాటు గిరిజన తండాలు పెద్ద ఎత్తున బోనాలు, శకటోత్సవాలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్‌లు రఘు, రాజు, మార్కెట్ కమి టీ వైస్ చైర్మన్ తులసీరాంనాయక్, నర్సింహచారి, ఖాజా, వాసుయాదవ్, రామకృష్ణ, రఘు, సేవ్యానాయక్, లింగం, లింబ్యానాయక్, గోపాల్‌గౌడ్, కృష్ణయ్యగౌ డ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి భవనాలకు రూ.15లక్షలు



ప్రొసీడింగ్స్‌ను అందజేస్తున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్

భూత్పూర్: మండలంలోని వివిధ గ్రామాల్లో అసం పూర్తిగా ఉన్న కమ్యూనిటీ భవనాలకు శాసన మం డలి డిప్యూటీ చైర్మన్ డా.బండ ప్రకాశ్ సీడీపీ నిధుల నుంచి రూ.15లక్షలు మంజూరు చేసినట్లు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీఎఫ్‌సీఎస్ మాజీ అధ్యక్షు డు మనమోని సత్యనారాయణ తెలిపారు. మం డలంలోని కర్వెనలో అసంపూర్తిగా ఉన్న మత్స్య సహకార కమ్యూనిటీ భవనం, శేరిపల్లి (హెచ్), పోతులమడుగు కల్లుగీతా పారిశ్రామిక సహకార సంఘానికి రూ.5 లక్షలు మంజూరు కాగా, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ప్రొసీడిం గ్స్‌ను అందజేశారు. అమిస్తాపూర్ మత్స్య సహ కార సంఘం అసంపూర్తిగా ఉన్నందున రూ. 10 లక్షలు మంజూరు చేయాలని బండ ప్రకాశ్‌కు విన తిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చంద్రశేఖ ర్, శ్రీశైలం, రఘునందన్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, చె న్నయ్య, సురేందర్‌గౌడ్, రాములు ఉన్నారు.

అంబేడ్కర్ కళాభవన్‌లో నిర్మాణాలు చేపట్టరాదు



ఎమ్మెల్యే జీఎంఆర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్: జిల్లా కేంద్రంలో గల డా క్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాభవన్ ప్రాంగణంలో ఎ లాంటి ఇతర మతాలకు సంబంధించిన నిర్మాణా లు చేపట్టకూడదని ఎమ్మార్పీఎస్ (టీఎస్) దక్షిణ తె లంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్ డి మాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డిని కలిసి వి నతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ అంబేడ్కర్ కళాభవన్ చుట్టూ ఉన్న ఖాళీ స్థలంలో ఎస్సీ స్టడీ సర్కిల్, సంక్షేమ వసతిగృహా లు, ఫంక్షన్‌హాల్స్ ఏర్పాటు చేసేందుకు గతంలో ప్ర భుత్వం నిర్ణయించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం కళాభవన్ ప్రాంగణంలోని స్థలంలో ఉర్దూ ఘర్ నిర్మించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయ ని తెలిపారు. కళాభవన్ పక్కన ఉర్దూఘర్ నిర్మిం చడం వల్ల కార్యక్రమాలకు, పార్కింగ్ పరంగా ఇ బ్బందులు కలుగుతాయన్నారు. ఉర్దూఘర్ నిర్మా ణం కళాభవన్‌లో కాకుండా వేరొకచోట నిర్మించాల ని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కోరడం జరిగిందన్నా రు. కార్యక్రమంలో నాయకులు కె.శాంతికుమార్, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ కళాభవన్ ఆవరణలో నిర్మించ తలపె ట్టిన ఉర్దూఘర్‌ను వేరే ప్రాంతానికి తరలించాలని బీఆర్ అంబేడ్కర్ కళాభవన్ పరిరక్షణ సమితి ఉ మ్మడి జిల్లా చైర్మన్ సింగిరెడ్డి పరమేశ్వర్ మాదిగ కోరారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి వి నతిపత్రం సమర్పించారు. ఉర్దూఘర్‌కు పట్టణం లోని ఎక్కడైన ప్రభుత్వ స్థలంలో కాని వక్ఫ్‌బోర్డు భూముల్లో నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్య క్రమంలో బీఆర్ అంబేడ్కర్ కళాభవన్ పరిరక్షణ సమితి ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మీకాంత్, అధ్య క్షుడు పాతూర్ రమేష్, అధికార ప్రతినిధి యాంకి రమేష్, కార్యదర్శి యాదగిరి, గోపాల్, రంజిత్‌కు మార్ పాల్గొన్నారు.